ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 19-11-2025
పేజీలు : 9



## రైతుల తరుపున
# పోరాడుతాం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ వైఖరితో రైతులను ముంచుతున్నాయి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు
- ఏనుమాముల మార్కెట్లో పర్యటించి రైతులతో మాట్లాడిన హరీష్ రావు

**వరంగల్ సిటీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలు, సీసీఐ అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సీసీఐ ఎల్1, ఎల్2, ఎల్3 విధానాల కారణంగా గత రెండు రోజులుగా సీసీఐ ప్రైవేట్ పత్తి కొనుగోళ్లు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మంగళవారం సందర్శించారు. పత్తి కొనుగోలు సమస్యలపై ప్రత్యక్షంగా మక్కలు, పత్తి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో 16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రైతు సమస్యల గురించి ఒక్క మాట మాట్లాడరు అని విమర్శించారు. తెలంగాణలో పత్తి రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు.

మిగతా 9లో...

## కమలాపూర్‌లో తారస్థాయికి చేరిన
# కాంగ్రెస్ వర్గపోరు..?

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు..!
- రెండు ముక్కలుగా చీలుతున్న పార్టీ..? - పార్టీలో అంతర్గత విభేదాలు.. స్థానిక సంస్థల్లో నష్టం..!



**కమలాపూర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి**
హనుమకొండ జిల్లా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రోజురోజుకీ తారాస్థాయికి చేరుతుంది. మంగళవారం కాంగ్రెస్ నేత గుండెపు చరణ్ పటేల్,మాట్ల రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నివాసంలో దేశరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, పోతన బోయిన రాజ్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుండెపు చరణ్ పటేల్ మాట్లాడుతూ కొద్దిరోజులుగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయంలో ముసలం నెలకొందని, పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ కొంతమంది మాటలు విని ఒంటెద్దు పోకట వెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న తమపై కావాలనే రాజకీయంగా అణిచివేయాలని కుట్రలు చేయడం సరికాదు అన్నారు. నిరంతరం పార్టీ కోసం ప్రాణం ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో రానున్న రోజుల్లో బల్మూర్ వెంకట్ పూర్తిస్థాయి బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే దేశరాజు పల్లి గ్రామం 100 శాతం ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మండలంలో ఈ గ్రామం కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకంగా నిలిచింది ఈ గ్రామం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు సపోర్ట్ గా నేతలు వెళుతుంటే రానున్న రోజుల్లో పార్టీ పరిస్థితులు ప్రణవ్ కు వ్యతిరేకంగా తయారయ్యే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోతే పరిస్థితి చేదాటి పోయే విధంగా ఉందని పలువురు పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు.



## మత్స్యకారులు ఆర్థికంగా
# అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, నవంబర్ 18 ( ప్రజాజ్యోతి)**
మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి ...

మిగతా 9లో...

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి సర్వం సిద్ధం

**మహిళా సంఘాల సభ్యులకు రెండేసి చీరలు**

**నేటి ఇందిరాగాంధీ జయంతి రోజున పంపిణీ**

**ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



**ఏటూరునాగారం నవంబర్ 18 ప్రజా జ్యోతి**

ఇందిరాగాంధీ మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడానికి రంగం సిద్ధమైంది. నేడు బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్వయం సహాయక సంఘాలు మహిళలకు రెండేసి చీరలను అందించేందుకు ప్రభుత్వం. ఏర్పాట్లు చేసింది. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ%శ% గోదాంకు చీరలు చేరుకున్నాయి. చీరల డిజైన్లను చేనేత శాఖ ఆధ్వర్యంలో టేస్కో రూపొందించి%శి%ది. ఇందిరమ్మ చీరలను మంగళవారం ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నాణ్యమైన చీరలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్వశక్తి మహిళలకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చే విధంగా వస్త్ర పరిశ్రమకే ప్రభుత్వం ఎక్కువ ఆర్డర్ ఇచ్చింది. నేతన్నలకు ప్రభుత్వం అందిస్తున్న వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఉపాధి భరోసానిస్తున్నాయి.గతంలో జీవనోపాధి కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లిన అనేక మంది కార్మికులు ఇప్పుడు గ్రామాల్లోని చేతి వృత్తుల్లో నిమగ్నమయ్యారు. దీంతో వస్త్ర పరిశ్రమలో మర మగ్గాల చప్పులు మొదలయ్యాయి. నేతన్నలకు చేతినిండా పని దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వడ్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రధాన నరసింహారావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్ కుమార్. పడిదల హనుమంతు. పోలబోయిన గోపాల్. గంపల శివకుమార్ ఎల్లయ్య. సర్వ సాయికుమార్. తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజబాబు**



**ఏటూర్ నాగారం నవంబర్ 18 ప్రజా జ్యోతి**

ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి సూచనల మేరకు ఏటూరునాగారం పిఏసిఎస్ గోగుపెల్లి-శివపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు సెంటర్ ను ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజబాబు. ప్రారంభించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారుఈ కార్యక్రమం లో గ్రామస్తులు, రైతులు,అజ్మాత్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మార్చాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్
- మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కేఎంసి నుండి బల్దియా ప్రధాన కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ



**వరంగల్ సిటీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి):**

నగరాన్ని డ్రగ్ రహితంగా మార్చడానికి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. నషా ముక్త్ భారత అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల నుండి జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం వరకు బల్దియా అధికారులు, సిబ్బంది, కార్మికులు వివిధ కార్మిక సంఘాలు కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా, మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్ రహితంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక చర్యలను తీసుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ బాధ్యతే కాకుండా సమాజం కూడా బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు భాగస్వామ్యంతోనే డ్రగ్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని, ఇలాంటి ర్యాలీలను నగర వ్యాప్తంగా చేపట్టాలని, నగరంలో ఎక్కడ డ్రగ్స్ అమ్మిన, సేవించిన పోలీసు సహకారంతో అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత పెడదారిన పడకుండా వారి భవిష్యత్తును మంచి మార్గంలో కొనసాగడంపై దృష్టి సారించాలని గతంలో యువత మాత్రమే దీని బారిన పడేవారని ఇప్పుడు పిల్లలు కూడా దీని బారిన పడడం విచారకరమని అన్నారు. నగరంలోని స్లం ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల విచక్షణ కోల్పోవడం మానసిక సమస్యకు ఏర్పడతాయని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్లు సమ్మయ్య, ప్రసన్నారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిరోధించాలి

**సీఐ అనుముల శ్రీనివాస్**

**ఏటూరు నాగారం నవంబర్ 18 ప్రజా జ్యోతి**

మాదక ద్రవ్యాలను నిరోధించాలిని ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు మంగళవారం మాదకద్రవ్యాల ప్రతిభంధక విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కమిషనరేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు"మాదకద్రవ్యాల నిరోధకం పై విద్యార్థులు అధ్యాపకులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం ను నిర్వహించటం జరిగింది."ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సన్స్ గా ఎ.శ్రీనివాస్ (సి ఐ) మరియు రాజేష్ కుమార్(ఎస్ ఐ), టి వి.సూరి(ఎస్ ఐ మంగపేట), బాలుర హాస్టల్ వార్డెన్ వెంకటేష్, హాజరై మాదకద్రవ్యాలపై



విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో యాంటీ డ్రగ్స్ సెల్ కన్వీనర్ సి హెచ్ .వెంకటయ్య, కనీస్ ఫాతిమా, సంపత్,రమేష్, రాజశేఖర్ భావన, శ్రీధర్, భాస్కర్, భారతి, శ్రీకాంత్ అధ్యాపకేతర బృందం, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ తెగల సమ్మేళనం విజయవంతం చేయాలి

**ఏటూర్ నాగారం నవంబర్ 18 ప్రజా జ్యోతి**

మండలంలోని మేడారం సమ్మక్క-సారాలమ్మ రెండేళ్లకు ఒకసారి జరిగే ఆదివాసీ జాతరలో 2006 నుండి ప్రతి జాతరకు మేడారం కేంద్రంలో అది ఆదివాసీ తెగల సమ్మేళనం ఆదివాసీ సంఘాలు జరపడం ఆనవాయితీగా వస్తున్నదని అదేవిదంగా 2026 జనవరిలో జరిగే సమ్మక్క-సారాలమ్మ జాతర సందర్భంగా జనవరి నెల 7 న ములుగు జిల్లా ఆదివాసీ సంఘాల జాక్ ఆధ్వర్యంలో జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రజలు ఆదివాసీ సంఘాలు తెగల సమ్మేళనంలో పాల్గొనలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం.బాబు పిలుపునిచ్చారుప్రభుత్వం మేడారంలో సమ్మక్క సారాలమ్మ గుడి నిర్మాణం చాలా ప్రతిష్టాత్మకంగా



చెపడుతుంటే ములుగు జిల్లాలోని కొందరు అధికారులు పనిగట్టుకొని స్థానిక గుడి పూజారులకు స్థానిక మంత్రి సితక్కకు చెడ్డపేరు తెచ్చేవిదంగా జాతరను విఫలం చేసే ప్రయత్నంలో భాగంగా గుడి శిల్పకారులకు బాడ్జ్ నుండి నిధులు కేటాయించ చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈకార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ములుగు జిల్లా జాక్ చైర్మన్ దబ్బకట్ల.సుమన్ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి. గణేష్.మహిళ జిల్లా చైర్మన్ చేలా.శమంతకమణి పాల్గొన్నారు

## పొగ మంచు వాతావరణంలో ప్రయాణికులు, డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**నవంబర్, డిసెంబర్ నెలలో కలిసిరాని ప్రయాణాలు, జాగ్రతలు వహించండి**

**ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు**



ఏటూరు నాగారం నవంబర్ 18 (ప్రజా జ్యోతి)
ప్రస్తుత శీతాకాలంలో పొగ మంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైవర్లు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. తెల్లవారుజామున, రాత్రివేళ సాధ్యమైనంతవరకు ప్రయాణాలను తగ్గించాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప రోడ్డు పక్కన భారీ వాహనాలు నిలప వద్దని అన్నారు. ఆ సమయంలో హాజర్ లైట్లను ఆన్ చేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.ముఖ్యంగా నవంబర్ - డిసెంబర్ నెలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ రెండు నెలలు ఎక్కువగా జాగ్రత్త వహించాలని అన్నారు.

## చెన్నారావుపేట అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదు

**మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు**



చెన్నారావుపేట నవంబర్ 18 ( ప్రజా జ్యోతి)
చెన్నారావుపేట మండల కేంద్రంలో జరుగుతున్న ఏ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డురామని మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు. సిద్దేశ్వర ఆలయంలో వృద్ధుల సంక్షేమం సంఘ భవనం కోసం ఎమ్మెల్యే మాధవరెడ్డి దగ్గరికి వెళ్లినది వాస్తవం కాదా అన్నారు.ఇప్పుడు వారు మాట మార్చి కమ్యూనిటీ హాల్ పేరుతో కొత్తగా డ్రామాలు ఆడుతున్నారు. 17న కమిటీ హాల్ నిర్మాణం కోసం ప్రొసీడింగ్ వచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రొసీడింగ్ కాపీ లను ప్రజలకు చూపించాలి. అంతేకాదు గ్రామంలో స్మశాన వాటిక అధ్వానంగా మారింది. సెంట్రల్ లైటింగ్. వీధుల్లో లైటింగ్ లేదు. గత రెండు సంవత్సరాలుగా మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడిన పట్టించుకునే వారు లేరు. సైడ్ కాలువలు అద్వానంగా మారే అన్నారు. సిద్దేశ్వరాలయంలో ఎలాంటి ప్రైవేటు భవన నిర్మాణాలు చేపడితే ప్రజలు ఊరుకోరు. ప్రజలు కావలసిన మినరల్ వాటర్ ప్లాంట్ తెరిపించండి.

## మహిళా శిశు,దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ పోస్టర్ ఆవిష్కరణ**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)
మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకుని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ )బెన్ షాలోం అధ్యక్షతన కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ చేసి, పాల్గొన్న జిల్లా అధికారులతో, ఐ డి ఓ సి, కలెక్టరేట్ కార్యాలయ అన్ని ఆఫీసుల సిబ్బందితో పాల్గొన్న వారి అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పాల్గొన్న అందరితో మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండరాములు, జిల్లా అధికారులు, ఐడిఓసి, కలెక్టరేట్ కార్యాలయ అన్ని ఆఫీసుల సిబ్బంది పాల్గొన్నారు.

### “జల్ సంచాయ్ జన్ భాగీధారీ” కార్యక్రమంలో

# సౌత్ జోన్‌లో జిల్లాకి ద్వితీయ స్థానం

**కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)
జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “జల్ సంచాయ్ %-% జన్ భాగీధారీ” కార్యక్రమంలో సౌత్ జోన్‌లో జిల్లా కి ద్వితీయ స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. కోటి కోట్ల నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. మంగళవారం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పురస్కారం అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జల్ సంచాయి జన్ భాగీ దారి (1.0) లో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో (1)వర్షపు నీటి ఇంకుడు గుంతలు(2)రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ (3) బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ (4) పాం పాండ్స్ (5) చిన్న నీటి ఊట కుంటలు (6)కాంటూరు కందకాలు (7) మ్యాజిక్ సోక్ పిట్స్ (8) చెక్ డ్యామ్స్ ఇట్టి పనులు జాతీయ ఉపాధి హామీ పతకం నిధుల తో జిల్లా లోని 281 గ్రామ పంచాయతీ లలో అవసాలలో 30569 పనులను చేపట్టగా భూగర్భ జల నీటి మట్టం పెరిగింది. తద్వారా త్రాగు, సాగు నీటి ఎద్దడి లేకుండా పోయింది, ఇట్టి పనులను కేంద్ర జల్ శక్తి శాఖ గుర్తించి జిల్లాకు జల పురస్కారం క్రింద ఒక్క కోటి నగదు రూపాయలు ఇవ్వటం జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం లో జల్ సంచాయి జన భాగీ దారి 2.0 క్రింద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ 24 జూన్ 2025 రోజున మన జిల్లా మన నీరు అనే నినాదం తో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో తక్కువ ఖర్చుతో వర్షపు నీటి ఇంకుడు గుంత నిర్మాణాన్ని ప్రారంభించి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు తగు సూచనలు చేస్తూ జిల్లాలోని ప్రతి గ్రామ మండల, జిల్లా, స్థాయి అధికారులకు టార్గెట్ ఇవ్వడం జరిగింది. తక్కువ ఖర్చుతో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఇప్పటి వరకు 7350 నిర్మాణం పూర్తి కాగా, వచ్చే సంవత్సరం మార్చ్ 31 వరకు సుమారు 50000 వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మించాలని కలెక్టర్ జిల్లాలోని అధికారులకు, సామాజిక సంస్థ లకు, ప్రజలకు తెలిపారు. తద్వారా మన జిల్లాలో త్రాగు, సాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలిసిన బాధ్యత జిల్లాలోని అందరి మీద ఉందన్నారు. జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా శిశు,దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ పోస్టర్ ఆవిష్కరణ**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :
మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకుని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ )బెన్ షాలోం అధ్యక్షతన కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ చేసి, పాల్గొన్న జిల్లా అధికారులతో, ఐ డి ఓ సి, కలెక్టరేట్ కార్యాలయ అన్ని ఆఫీసుల సిబ్బందితో పాల్గొన్న వారి అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పాల్గొన్న అందరితో మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో మాదకద్రవ్యాల



నిరోధక ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండరాములు, జిల్లా అధికారులు, ఐడిఓసి, కలెక్టరేట్ కార్యాలయ అన్ని ఆఫీసుల సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంపై ప్రతిజ్ఞ




ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 18)
ప్రభుత్వ ఆదేశానుసారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ కుమారస్వామి హాజరై మాట్లాడారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలలో మాదకద్రవ్యాల వినియోగం ఒకటని దాన్ని నిర్మూలించుటకు ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.మాదక ద్రావ్యాలు వినియోగం అమ్మకం కొనడం నేరమని సూచించారు. మాద కద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని అలా వినియోగించే వారిని అధికారులకు సమాచారం అందించి అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, ప్రవీణ్, రాజు, పద్మ,లలిత, విజయ భాస్కర్ రాజయ్య, శ్రీకాళ, అంగన్వాడీ టీచర్స్, చందర్, వేణు, ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూరు చేరుకున్న సిపిఐ బస్సు యాత్ర

**సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలకు తరలి రావాలి**

**సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




భీమదేవరపల్లి: నవంబర్ 18 (ప్రజా జ్యోతి) శత జయంతి ఉత్సవాల సందర్భంగా ముల్కనూర్ లోని ఎల్లమ్మ దేవాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్దకు కమ్యూనిస్టు కళాబృందాలు సిపిఐ కార్యకర్తలు ప్రజలు డప్పు చప్పులతో కళాబృందాల ఆటపాటలతో చేరుకోవడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయిలో ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో జరుపుకో బోతున్నామని కొమురం భీం సమాధి అయినటువంటి తోడేఘాట్ నుండి ప్రారంభమైన మన జాతా భద్రాచలం ఖమ్మం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. 100 సంవత్సరాల పాటు నిస్వార్ధంగా పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడి పార్టీ ఒక భారత కమ్యూనిస్టు పార్టీనే చాలావరకు ఈ వంద సంవత్సరాల లో చాలా పార్టీలు పుట్టుకొచ్చాయి కనుమరుగైపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం కుర్చీల కోసం కొట్లాడే పార్టీలని కేవలం పేద ప్రజల కోసం కొట్లాడే పార్టీ పేద వారికి భూమి కోసం కొట్లాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని మన దేశం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికీ మనదేశంలో ఆరు కోట్ల మంది చిన్న పిల్లలు బాల కార్మికులుగా ఉన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని ప్రైవేట్ విద్యను ప్రోత్సహించకుండా ఉండాలని ప్రైవేట్ స్కూలు కోట్ల రూపాయలు దోచుకుంటున్నాయని విద్య ఒక వ్యాపారం అయిపోయిందని ఈ దేశంలో పుట్టిన పేదవాడికి సమానంగా ప్రభుత్వ విద్య అందించాలని కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కొట్లాడిన పార్టీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కొట్లాడే పార్టీ ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ స్వాతంత్రం కావాలని కొట్లాడి నటువంటి మొట్టమొదటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ పరాయి పాలన వద్దు స్వపరిపాలనే ముద్దని ఆనాడు కొట్లాడిందని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి పార్టీలు సిపిఐ కి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు లేరని ఎద్దేవా చేస్తున్నాయని ఇప్పటివరకు దేశంలో కమ్యూనిస్టులు పరిపాలించి నటువంటి కేరళ రాష్ట్రం పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రమని అక్కడ ప్రజలకి ఇండ్లు మరియు విద్య వైద్యాన్ని అందించి పేదరికం లేకుండా చేశామని దేశంలో పేదరికం లేని ఒకే ఒక్క రాష్ట్రం కేరళ దాని పరిపాలన చేసింది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఇన్ని దశాబ్దాలుగా పరిపాలిస్తున్న పార్టీలు పేదరికం లేకుండా ఒక్క రాష్ట్రాన్ని చేయలేక పోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇందుర్తి మరియు హుస్నాబాద్ ను సాగునీరు కోసం గౌరవెల్లి గండిపల్లి రిజర్వాయర్ల కోసం శంకుస్థాపన చేసి కొట్లాడం జరిగిందని తదనంతరం వచ్చినటువంటి ఎమ్మెల్యేలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా 16 సంవత్సరాలనుండి సాగునీటిని అందించలేకపోయాయని పేర్కొన్నారు. సాగునీరు తాగునీరు రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు వేతనాల గూర్చి నిరుపేదలకు ఇండ్ల స్థలాల గూర్చి పోరాటం చేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్,జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ,ఆదరి శ్రీనివాస్, నేదునూరి జ్యోతి కరుణాకర్, తోట బిక్షపతి ,మద్దె ఎల్లేష్ , సదాలక్ష్మి ,ఉట్కూరి రాములు, సంతోష్ ,లక్ష్మణ్ ,ఆదరి రమేష్, మంచాల రమ, బోడ బాలరాజు ,రావుల తిరుపతి, సుంచు కుమారస్వామి , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నీట్, జేఈఈ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

**జాతీయస్థాయిలో విద్యార్థులను ర్యాంకులు తెచ్చేలా తీర్చిదిద్దాలి**

**నీట్, ఎంసెట్ కోచింగ్ అంశం పై కలెక్టర్ సమావేశం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి) ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్లో టెస్టు లను నిర్వహిస్తున్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థులకు స్టెమ్ -60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తున్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళాశాలల్లోనూ కోచింగ్ ను నిర్వ హించాలన్నారు. ఇందుకు విద్యార్థుల ఎంపికకు సంబంధించి మూడు విడతలుగా పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నీట్, ఎంసెట్,జేఈఈ,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, కేజీబీవీ, టిఎస్ఆర్జెసి, మైనారిటీ, మోడల్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నర సింహస్వామి, వివిధ గురుకులాల ఆర్సీఓలు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తలపెట్టిన బంద్ విరమణ నేటి నుంచి కొనుగోళ్ళు యధాతధం

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, ఐఏఎస్, మార్కెటింగ్ అధికారులు, సిసిఐ, సిఎండి లతో మంగళవారం సెక్రటేరియట్ లో తెలంగాణ స్టేట్ కాటన్ అసోసియేషన్ ప్రతినిధులతో కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ ఎదుర్కొంటున్న పలు సమస్యల పై కూలంకషంగా చర్చించడం జరిగినది.ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3, విధానము దేశవ్యాప్తంగా ఉన్న పాలసీ రాష్ట్ర ప్రభుత్వం పంపించే ప్రతిపాదనలు, సూచనలపై వారం, పది రోజులలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తలపెట్టిన"బంద్" ను విరమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. నేటి నుంచి సిసిఐ కొనుగోలు యధావిధిగా ప్రారంభించబడిన జిన్నింగ్ మిల్లులలో జరుగుతుందని రైతు సోదరులందరూ నాణ్యత ప్రమాణాల మేరకు వారి యొక్క పత్తి ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



వాజేడు, నవంబర్ 18, (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాషా ముక్త్ భారత్ అభియాన్ 5 వ వార్షికోత్సవం సందర్భంగా గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, స్థానిక పోలీస్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లతీఫ్ లు పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, రేపటి ఆరోగ్యవంతమైన సమాజానికై పాటుపడాలని, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) వ్యక్తులకు, కుటుంబాలకు, సమాజానికి, దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని, కల్తీ కల్లు, గంజాయి, అల్ప్రాజోలం, డైజోఫాం లాంటి డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా ప్రాణ హాని కలుగుతుందని, యువతే దేశ భవిష్యత్ అని, మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, చెడు మార్గంలో పోకుండా ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పొరిక స్వరూప్ సింగ్, ఉపాధ్యాయులు చల్లగురుగుల మల్లయ్య, ఎ.వెంకట రమణ, రంగు ఆనంద్, పొరిక రవి కుమార్, బొగ్గం కుమార్ బాబు, తెల్లం రాజ్యలక్ష్మి, పిండి రాజేష్, కోకిల శ్రీరంగం, జర్పుల వస్య, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డంక్ అండ్ డ్రైవింగ్ వాహనాలను తనిఖీ చేసిన ఏ ఎస్ ఐలు ఉబేదుల్లా శంకర్

**వాహనాలకు సంబంధించి పత్రాలు ఉంచుకోవాలి**

**స్థానిక పోలీసు బృందం**



ఎల్కతుర్తి నవంబర్ 18 (ప్రజా జ్యోతి) ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్థానిక ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏ ఎస్ ఐ ఉబేదుల్లా శంకర్ ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తూ వాహనాదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఏఎస్ఐ మాట్లాడుతూ, వాహనాదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలను నడపరాదని త్రిబుల్ రైడింగ్ చేయరాదు వాహనాలకు సంబంధించిన ఆర్ సి లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఏ ఎస్ ఐ తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఏ ఎస్ఐ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చి లింగం, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ అఖిల్, హోంగార్డు రాజు, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు పై మండల స్థాయిలో సమన్వయ సమావేశం



**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 18**

ఈ రోజున తేది 18.11.2025 సుల్తానపూర్ రైతు వేదిక లో మండల స్థాయిలో శ్రీ %చీ%. రమేష్, %ూణూ%, భూపాలపల్లి,మండల వ్యవసాయ శాఖ అధికారి జి. సారయ్య మరియు కుమారి దివ్య %ూనూ ( ూ×%)కొత్తపల్లి గోరి., ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ జగన్, ఐకెపి %ూ్రావీ% ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మరియు వరి కోత మెషిన్ యజమానులకు ధాన్యం కోత మరియు కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. %చీ%. రమేష్ %ూణూ%, భూపాలపల్లి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు అయిన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వరి కోత సమయంలో

1.బ్లోయర్ ఆన్ లో ఉండాలని
2.మెషిన్ 19 లేదా 20 ఉండాలి
3.గేర్ పొసిషన్ నుండికు ఉండే విధంగామరియు బ్లోయర్ ఆక్టివ్ మోడ్ ఉంచి వరి కోతలు చేయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, కావున వరి కోత యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దివ్య %ూనూ), కొత్తపల్లి గోరి మాట్లాడుతూ హార్వెస్టర్ యజమానులు తప్పక పై ప్రమాణాలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 రూపాయలు, కామన్ రకం 2369 రూపాయలు మరియు సన్న ధాన్యం కు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుంది. కావున రైతు సోదరులు నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్, జై. మౌన కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు %ఎ%.దివ్య మరియు %దీ%. ప్రశాంత్ ఐకెపి సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 18 :**

యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తద్వారా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కొత్తపల్లి గోరి తహసిల్దార్ లక్ష్మీరాజయ్య అన్నారు. మంగళవారం కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రగ్స్ ఫ్రీ ఇండియా కోసం అవేర్నెస్, మాస్ ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మంచి లక్ష్యాలను ఏర్పాటుచేసుకుని ఆ దిశగా విజయాలు సాధించి కనిపెంచిన తల్లిదండ్రులకు, దేశానికి పేరు తేవాలన్నారు. ఇందుకోసం ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలంటే మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

డ్రగ్స్ గురించి పేర్కొంటూ వాటి వలన కలిగే అనర్థాల గురించి తహసిల్దార్ వివరించారు. అనంతరం పోలీసు శాఖతో పాటు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్ఎం మాధవి లత, ఎంపీపీస్ హెచ్ఎం లక్ష్మి తదితరులు వేరువేరుగా వాళ్ళ ప్రసంగాలను వినిపించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ పిల్లలు, గ్రామస్తులు, తదితరులు హాజరైనారు.

# పోస్టల్ మేళా.. మొదటి స్థానంలో కల్లెడ..



**పర్వతగిరి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)**

భారతదేశంలో అతిపెద్ద తపాలా సేవలు కేంద్ర ప్రభుత్వాలు నడిపించే పోస్టల్ వ్యవస్థ లో..ప్రపంచంలోనే అతిపెద్ద తపాలా వ్యవస్థలలో ఒకటిగా మన దేశ అత్యున్నత పోస్టల్ డిపార్ట్మెంట్ ఉందని,దేశ వ్యాప్తంగా 155,333 పోస్టాఫీసులతో అతిపెద్ద పోస్టల్ సేవలు అందించే వ్యవస్థ, మారుమూల ప్రాంతాల్లో సేవలు అందించే ఏకైక సంస్థ కూడా వరంగల్ డిస్టిక్ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సైదా నాయక్ అన్నారు. మేళాలో 2000 సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను కొత్తగా తెరవాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. పదేళ్లలోపు లోపు వయసు గల బాలికలకు ఈ ఖాతాను తెరవవచ్చునని, ఖాతా కాల పరిమితి 21 సంవంత్సరాలని వివరించారు. బాలికలకు 18ఏళ్లు నిండినచో ఉన్నత విద్యకై గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఉన్న మొత్తంలో 50శాతం వరకు విత్ డ్రా చేసుకోవచ్చునని లేదా వివాహ నిమిత్తం వివాహానికి నెల రోజులు ముందు కానీ వివాహానంతరం 3 నెలల లోపు పథకాన్ని ఉప సంహరించు కోవటానికి సదుపాయం ఉందని తెలిపారు. ఆర్థిక సంవత్సరానికి కనీసం రూ.250 మొదలు గరిష్టంగా రూ.1,50,000 వరకు చెల్లించ వచ్చునని, ఖాతాలో జమ చేసిన సొమ్ము మొత్తానికి పన్ను మినహాయింపు ఉందని తెలిపారు. ఖాతాలో సొమ్ము ను ఏ తపాలా కార్యలయం లో నైనా జమ చేయ వచ్చునని చెప్పారు. ఖాతాను ఏ తపాలా కార్యలయానికైనా బదిలీ చేసుకొనే సదుపాయం ఉందని, పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న తపాలా కార్యలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. పర్వతగిరి మండల పరిధి సీత తండాలో నిర్వహించిన ఆర్ పి ఎల్ ఐ, పి ఎల్ ఐ నేలలో సీతయ్య తండా గ్రామానికి చెందిన రామావత్ దాసు 16 లక్షల పాలసీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎల్ సైదా నాయక్, పోస్టల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవర్ధన్, ఎం ఓ వేణుగోపాల్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బాల్లే రాజు, నసురుద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఎంపీడీవో వనపర్తి అద్వైత - ధర్మరావుపేటలో ఆకస్మిక తనిఖీ**

ఖానాపూర్/నవంబర్ 18(ప్రజా జ్యోతి)

ఖానాపురం మండలం ధర్మరావుపేట పంచాయతీ పరిధిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, డంపింగ్ యార్డ్, నర్సరీలను



పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యతను గమనించారు. డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే భోజన ప్రమాణాలు ఖచ్చితంగా పాటిచేలా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్, నర్సరీ నిర్వహణను పంచాయతీ కార్యదర్శి అనిత తో పాటు పరిశీలించారు.

## ఆలయాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలి

**వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ**

**నల్లబెల్లి/ నవంబర్ 18 ( ప్రజాజ్యోతి):**



గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఆలయాల పురోభివృద్ధికి ప్రతి భక్తుడు, గ్రామస్థుడు సహకారం అందించాలని వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నల్లబెల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొండ కృష్ణ స్వామికి వికాస తరంగిణి తరఫున ఘన సన్మానం చేశారు.చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనంతో దీప దూప నైవేద్యాలు నినాదంతో ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో సాగింది. ప్రతి గ్రామంలోని అర్చకులను సన్మానించే కార్యక్రమంలో భాగంగా ఈ సత్కారం చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమాన్ని నర్సంపేట కార్యవర్గ సభ్యుడు దాస్యం రంగనాథ స్వామి సమన్వయం చేశారు. మహిళలు, భక్తులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వృద్ధులకు బ్లాంకెట్లు... రైజింగ్ హ్యాండ్స్ మానవత్వం

**తరిగొప్పుల నవంబర్ 18 ప్రజాజ్యోతి :**



మండల కేంద్రంలో రైజింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు ఉచితంగా బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శీతాకాలంలో వృద్ధులు ఇబ్బందులు పడకుండా చూడడం, వారికి కొంత ఊరటనిచ్చే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు ఏనుగుల వెలంగిని మాట్లాడుతూ "రైజింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ను మేము ఒకే లక్ష్యంతో స్థాపించాం ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలి, పేదవారి మనసుల్లో ఆశ నింపాలి, ఎవరి సమస్య అయినా అది మన సమస్యగా భావించి ముందడుగు వేయాలి అన్నదే మా నమ్మకం. సేవ అనే మాటను పనులతో నిరూపించడమే మా ఫౌండేషన్ ధ్యేయం. అడుగు పెట్టిన ప్రతి చోట అవసరమైన వారికి తోడు నిలవడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. ఫౌండేషన్ ప్రారంభం నుండి వృద్ధుల సహాయం, వైద్య శిబిరాలు, ఆర్థిక బలహీన కుటుంబాలకు మద్దతు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు, వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తోంది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం మల్లేష్, చెప్యాల విజయ్, పల్లపు నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపాడు యుపిఎస్ పాఠశాలలో ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన

**నల్లబెల్లి/నవంబర్ 18 ( ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే హానిని వివరిస్తూ, పర్యావరణహిత వస్తువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని ఆమె విద్యార్థులు, గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమానికి ఎఏపీసీ చైర్మన్ లావణ్య ముఖ్య అతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్వాక్రా సంఘ మహిళలు చురుకుగా పాల్గొని పర్యావరణ హిత కార్యక్రమాలకు మద్దతు తెలిపారు.ఉపాధ్యాయులు ఈశ్వర్, రమేష్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు హాజరై పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామస్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## సోలిపూర్ పాఠశాలలో కాంపౌండ్ వాల్ పనులపై నాణ్యత తనిఖీ

**తరిగొప్పుల, నవంబర్ 18:ప్రజాజ్యోతి:**



మండల పరిధిలోని సోలిపూర్ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఎంపీడీవో లావణ్య, ఎంపివో కృష్ణవేనితో కలిసి సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రత, తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల హాజరు వంటి అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. తదుపరి, పాఠశాలలో కొనసాగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల చదువు, వాతావరణం మరింత మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు రాములు కార్యదర్శి సంతోష్, కారోబార్ సరిత, ఉపా ధ్యాయులు సారంగపానీ,పద్మావతి, పద్మజ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొని అధికారులకు వివరాలు అందించారు.

## మాస శివరాత్రి సందర్భంగా కోటగుళ్లలో సత్యనారాయణ వ్రతాలు

### వేదపండితులకు పట్టు వస్త్రాల సమర్పణ సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని మంగళవారం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వేద పండితులు శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజు కొలనుపాక భద్రం లకు పట్టు వస్త్రాలను బహుకరించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

### గణపురం సిఐ కరుణాకర్ రావు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**



సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునేందుకు ప్రజల స్వచ్ఛందంగా ముందుకు రావాలని గణపురం సిఐ కరుణాకర్ రావు అన్నారు. మండల పరిధిలోని మాధవరావు పల్లి కాలనీలో ప్రజల సహకారంతో నేరాలను నియంత్రించడానికి మాధవ పల్లి కాలనీలో వెయ్యి క్వార్టర్స్ పరిసర ప్రాంతాలలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేగ వాటిని సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన గ్రామస్థులను అభినందించారు భవిష్యత్తులో సీసీ కెమెరాలు పనిచేయడానికి ఎలాంటి ఆటంకాలు వచ్చిన వెంటనే పరిష్కరించి సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడాలని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు టెక్నీషియన్ నరసింహ కు సూచించారు అదేవిధంగా గణపురం మండల పరిధిలోని ప్రజలందరూ నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అదేవిధంగా ఏర్పాటులో ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిల్లెట్ యూనిట్ నిర్వహకులకు ఎంపీ ప్రశంసలు

### తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**

ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలు ఏర్పాటు చేసిన మిల్లెట్ తో చేసిన తినుబండారాల స్టాల్ ను మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలతో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతున్న తీరును ప్రశంసించారు. మహిళలు తయారు చేస్తున్న ఆరోగ్యకరమైన మిల్లెట్ ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లెట్ యూనిట్ కార్యకలాపాలు, మహిళల తయారీ నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయని, జిల్లా స్థాయిలో మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొనేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటామని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి కాటారం సబ్ కలెక్టర్ మహేంద్ర డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాలకృష్ణ, జిల్లా అధికారులుచెల్పూర్ మిల్లిట్ యూనిట్ నిర్వహణ మహిళలు రజిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా సాంస్కృతిక సారథులు మైసయ్య, ఎర్రన్న కళా బృందం ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై మంగళవారం అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్, కళా బృందం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, 18ఏళ్లలోపు బాలికకు వివాహం చేస్తే శిక్షార్హులవుతారని అన్నారు. బాలికలు విద్యనభ్యసించడం ద్వారానే మెరుగైన భవిష్యత్తును పొందగలరని, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావచ్చని అన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నా రు. చిన్న వయసులో గర్భం దాల్చడం, తల్లీబిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఎవరికైనా బాల్య వివాహం గురించి తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం కళాకారులు 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమ లక్ష్యాలు, బాలికల విద్య, ప్రాధాన్యతపై ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, పీడి సరిత, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్‌తో నిరంతరాయ విద్యుత్ సరఫరా

### టీఎస్ ఎంపీడీసీఎల్ డిఈ పాపిరెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**

నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకే డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందని టీఎస్ ఎంపీడీసీఎల్ డిఈ పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ సబ్ స్టేషన్ లో డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్ ను డిఈ ఎంఆర్ టీ సదానందం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీని వల్ల కంట్రోల్ రూమ్ నుండే సబ్ స్టేషన్ లను ఆపరేటర్స్ లేకుండా నియంత్రించవచ్చని అన్నారు. ఈఆటోమేషన్ వ్యవస్థలు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, మానవ ప్రమేయం లేకుండా నియంత్రించడానికి సహాయపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఈ ఆపరేషన్ నాగరాజు, ఎడిఈ



ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి , ఎఈ వెంకట రమణ, సబ్ ఇంజనీర్ రజినీకాంత్, మహేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**

గణపురం మండలంలోని బుద్ధారం శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. మాస శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర హోమం నిర్వహించారు. ప్రజలు శాంతి, సమృద్ధి, అభ్యుదయం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములపై కబ్జా యత్నాలు

## బీజేపీ తీవ్ర ఆగ్రహం



**హసన్‌పర్తి, నవంబర్-18 (ప్రజాజ్యోతి):** ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న తీరుపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హసన్‌పర్తి బీజేపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడారు. గత ఇరువై సంవత్సరాలుగా దేవాలయానికి సంబంధించిన భూములపై అక్రమ తవ్వకాలు, నిర్మాణాలు, ఆరంభం%-%ఆపడం వంటి చర్యలు పునరావృతమవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు దళారులు దేవాలయ పరిసరాల్లోని జాతర స్థలాలు కూడా తమ స్వంత భూములన్నట్టు చెబుతూ అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ విషయం పై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం వెంటనే మేల్కొని దేవాలయ భూములను శాశ్వతంగా రక్షించే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అక్రమాలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ, అవసరమైతే సీపీ, కలెక్టర్, దేవాదాయ శాఖ మంత్రిని ప్రత్యక్షంగా కలిసి మొత్తం వివరాలు సమర్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, హసన్‌పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, తాళ్ల శ్యామ్, మాజీ డివిజన్ అధ్యక్షులు జీల సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు పబ్బు ఉమా, నాయకులు మట్టెడ సుమన్, ఇమ్మడి కరుణాకర్, రామ్‌శెట్టి అశోక్, తిప్పన్న, మోడెం రమేష్, కుంబర్కర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెళ్ళడానికి దారి చూపండి

## ఎమ్మార్వోకు కాలనీ వాసుల వినతి



**హసన్‌పర్తి,నవంబర్-18(ప్రజాజ్యోతి):** దేవన్నపేట ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారి కబ్జా అయ్యిందని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం హసన్‌పర్తి ఎమ్మార్వో కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ%ౌ% "2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నెంబర్లు 81, 82లో నిరుపేదలకు లే%-%అవుట్ చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది. అయితే కాలనీకి వెళ్లే బాటను కొందరు ఆక్రమించుకున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదు. ఆరు నెలల క్రితమే మండల సర్వేయర్ వచ్చి పాత ప్లాట్ల మధ్యగా దారిని గుర్తుపెట్టాడు. దీంతో లబ్ధిదారుల మధ్య గొడవలు మొదలయ్యాయి" అని బాధను వ్యక్తం చేశారు. కాలనీవాసుల విజ్ఞప్తిని గమనించిన తహసీల్దార్ కిరణ్‌కుమార్ సానుకూలంగా స్పందిస్తూ "ఇందిరమ్మ కాలనీ దారి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో పోలపెల్లి రవి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల సతీష్, ఎన్జి అరవింద్, విశ్వనాథ్, పోలపెల్లి రాజు, సదానందం, మర్రి కొంరయ్య, ఏ.మల్లేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుండే మదకద్రవ్యాలపై అవగాహన ఉండాలి

## హసన్‌పర్తి ఎంపిడిఓ శ్రీమతి సుమవాణి






**హసన్‌పర్తి,నవంబర్-18(ప్రజాజ్యోతి):** మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకంతో సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను నివారించేందుకు దేశవ్యాప్తంగా సాంఘిక అవగాహన సృష్టిస్తున్న 'నశా భారత్ అభియాన్' లో భాగంగా మల్లారెడ్డిపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపీడిఓ శ్రీమతి సుమవాణి ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు మద్యపానం, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని సమూహ సమావేశంలో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ-% మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును చెడుగొట్టే విషపూరిత మార్గాలని, వాటి నుండి దూరంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని విద్యార్థులకు బోధించారు. గ్రామాల్లో మద్యపానం, గుట్కా, గంజాయి వంటి వ్యసనాల్ని నిర్మూలించేందుకు కుటుంబాలు, గ్రామ పెద్దలు, బోధకులు కలిసి ముందుకు రావాలని సూచించారు. %-% అవగాహనే ఆయుధమని, చిన్న వయసులో ఉన్న విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్

## ఎంపీ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ జేఏసీ



**హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వివిధ అభ్యర్థనలు కొన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ జేఏసీ నాయకులు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్యను హనుమకొండ టీచర్స్ కాలనీలోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ వినతిపత్రాన్ని సమర్పించారు. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాలను అవసరమైతే స్తంభింపజేసి 243 మంది ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులతో కలిసి ఈ డిమాండ్ కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఎంపీ కడియం కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

# రుద్రేశ్వరి-రుద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం



**హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి)** చారిత్రక శ్రీ రుద్రేశ్వరాలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని ఉదయం ఉత్తిష్ఠ గణపతి ఆరాధన రుద్రేశ్వరునికి ఏకాదశ అనుద్రాభిషేకం సామూహిక రుద్రాభిషేకం నిర్వర్తించి ఆలయం ముందు భాగంలో కూడా గార్డెన్స్ లో 1100 ఒక్క ఘటకాలకు పూజలు నిర్వహించి అనంతరం కొండా శ్రీనివాస్ సిహెచ్ శ్రీకాంత్ స్వామి అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో 1100 మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషలలో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప భక్తులు నిర్వర్తిస్తూ రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామివార్లను సృష్టిస్తూ శోభాయాత్ర నిర్వహించారు తదనంతరం దేవాలయంలో రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం ఎందు యాగశాలలో ప్రతి సంవత్సరం జరిపే సాంప్రదాయం ప్రకారంగా గణపతి నవగ్రహ మహా రుద్రయాగం నిర్వర్తించి ప్రత్యేక వేదికపై రుద్రేశ్వరి రుద్రేశ్వరులను ప్రతిష్టించి స్వస్తి వాచకం కలశ స్థాపన అంకురారోపణ ఆరోద్విక్ మరణం కంకణ పూజ బాసిక పూజ నూతన యజ్ఞోపవీత ధారణ జిలకర బెల్లం మహా సంకల్ప మంత్ర పఠనంతో ఆదిదంపతుల వరప్రవరలతో శివ సంకల్పం చెప్పి పాదప్రక్షాళన నిర్వహించడం జరిగింది మాంగల్య ధారణ ఆక్షతారోహణ, తలంబ్రాలు, లగ్నాష్టకములు, చూర్ణికా మంత్రములతో బ్రహ్మముడి పుష్పార్చనలు నీరాజన మంత్రపుష్పములు వైదిక కార్యక్రమములను టిటిడి వేద పాఠశాల అధ్యాపకులు కోమల్ల పెల్లి సంపత్ కుమార్ శర్మ వైదిక కార్యక్రమాలను శాస్త్ర ప్రకారంగా నిర్వహించారు ఈ సందర్భంలో సంపత్ కుమార్ వాక్యానం చేస్తూ శివుడు నిర్వీకల్పుడు శివుడు నిర్వికల్పుడు ఆయనకు రూపం లేదు కనుక నిరాకారుడు సర్వము మొదలైన గుణాలకు అతీతుడు కావున నిర్గునుడు ఇన్ని గొప్ప వ్యక్తిత్వాలు ఉన్న ఆయన నిగరు హద్దులు లేనిది ఆయన వాత్సల్యం ఎల్లలు తెలియనిది ఆయన అభినయనం ఆనకట్టె లేనిదే ఆయన మమకారం వ్యక్తిత్వమాటి సర్వేశ్వరుడు మనం పాటించాల్సిన అనేక విలువలను శివుడే మనకు బోధిస్తాడు దేవుడు లాంటి మనుషులు ఎంత అరుదు కానీ మనిషి లాంటి దేవుడు పరమేశ్వరుడు ఒక్కడే అవును మనుషుల్లో ఒకటిగా మసలే దేవుడు భక్తవ శంకరుడు ఆనందం మనసు ప్రాణం విజ్ఞానం వాక్కు అనే ఐదు అంశాలలో ఈశ్వరుడు పంచ కళా మూర్తిగా వర్ధిల్లుతున్నాడు పరంజ్యోతి పరమేశ్వరి శంకరుడు దివ్య వ్యక్తిత్వంతో లోకాలన్నింటికీ అనుగ్రహిస్తున్నాడు నమశ్శివాయ అనే ఐదు అక్షరాల మనసు వాక్కు కర్మ బుద్ధి ఆత్మ చేతన్యాన్ని సంకేతిస్తాయి అని వాక్యానించారు

## ఆశ్రమ పాఠశాలలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

**కన్నాయిగూడెం నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా కన్నాయి గూడెం ఆశ్రమ పాఠశాలలో నషా ముక్త భారత్ అభియాన్ దేశ వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వర రావు,సిడిపిఓ ప్రేమలత, సూపర్వైజర్ పుష్పవతి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రేమలత మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని వాడడం వలన వచ్చే అనార్థలను వివరించారు. ఆరోగ్య పరంగా వ్యాధులు కుటుంబ పరంగా కలహాలు ఆర్థిక నష్టాలు,వీటి ప్రభావం రాష్ట్ర దేశ అభివృద్ధిపై జరిగే నష్టాలను గురించి తెలిపారు. విద్యార్థులంతా ఈవిషయాలు వారి కుటుంబసభ్యులతో చర్చించి ఇంట్లో వారికి, స్నేహితులలో ఇలాంటి చెడు అలవాట్లు ఉన్నట్లయితే వాటిని మానిపించేలా చూసుకోవాలని లేదా వారి సమాచారాన్ని మహిళా శిశు సంక్షేమాభివృద్ధి శాఖ వారికి తెలియాచేయాలి అలాంటి వారికి అవగాహనా కల్పించి డీ అడిక్షన్ సెంటర్ ను సంప్రదించేలా చేసి అక్కడ సరైన చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా అలాంటి వారు చెడు వ్యాసనాల నుండి బయటపడేలా చేయవచ్చని ప్రేమలత తెలిపారు.పిల్లలతో ప్రతిజ్ఞలో పాల్గొని వారితో మాదకద్రవ్యాల గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట శివాలయంలో మహా అన్నపూజ

**మాస శివరాత్రి సందర్భంగా**

**ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్18**

గణపురం మండలంలోని ధర్మ రావుపేట శివాలయంలో మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా మహా దేవుడికి అన్నపూజ ఉత్తరముఖ ఆంజనేయస్వామికి కార్తీక మాస చివరి మంగళవారం స్వామివారికి చందనాభిషేకం నూతన వస్త్రాలు జిల్లేడు దండలు తమలపాకు తోరణాలు సామూహిక చాలీసా పారాయణ కార్యక్రమాన్ని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిపించడం జరిగిందని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు శివాలయం ఆలయ అర్చకులు లంక అకిషన్ శర్మ బిల్వార్చనతో పాటు పంచామృత అభిషేకాలుఅన్న ప్రసాదంతో స్వామిని అలంకరించి నూతన వస్త్రాలు సమర్పించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గ్రామస్థులు ఉత్తర ముఖ హనుమాన్ ఆలయ అర్చకులు బెనికి రాజేందర్ సేవ సమితి సభ్యులు వాల నర్సింగరావు బేతి రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు బిల్ల రఘునాథరెడ్డి మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్ దూలం శంకర్ గందె ప్రకాష్ పనికల శివకృష్ణ సింగం రాజ వీరు గడ్డం చందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపల్లి, నవంబర్ 18 ( ప్రజాజ్యోతి)**

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని చెరువులో చేప పిల్లలను వదిలి పెట్టడం జరిగింది. అనంతరం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నీల ఆగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ. గతం లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో ప్రభుత్వం చేప పిల్లల పంపిణికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం జిల్లా మత్స్య శాఖకు 2.72 లక్షల చిప పిల్లలు కేటాయిం చగా అందులో రఘునాథపల్లి మండలంలో 86 చెరువులు, కుంటలు ఉండగా 35.40 లక్షల చేప పిల్లలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో మండలంలో ఉన్న కుంటల్లో 6.81లక్షల చేపపిల్లలు కేటాయించగా, అశ్వరావుపల్లి రిజర్వాయర్లో 5.40 లక్షల చేపపిల్లలను వదిలిపెట్టడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని ఘనపూర్,ధర్మసాగర్ మాదిరిగా సహకార సంఘం సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చని అయన సూచించారు. రఘునా థపల్లి, వెల్ది, అశ్వరావుపల్లి, గిద్దబండ తండా నుండి తాటికొండ వరకు సుమారు 12 కిలోమీటర్లకు గాను 12 కోట్లు బిటీ రోడ్డు మంజూరు అయ్యిందని అయన



తెలిపారు,అదేవిదంగా గోవర్ధనగిరి నుండి అన్ని తాండల ను కలుపుతూ 13కోట్లతో బిటీ రోడ్డు మంజూరు అయ్యాయని అయన పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లన్నింటిని వేసవిలోపు పూర్తి చేస్తామని అయన తెలియజేసారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో,తనపై ఉన్న గౌరవంతో అత్యధికంగా 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో గోపి రాం,డిఎఫ్ఓ రానా ప్రతాప్, తహసిల్దార్ ఫణి కిషోర్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ), కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మహ్మద్ బాషు మియా, పర్శ సిద్దేశ్,కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్,నామాల బుచ్చ య్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,మండ ల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్,గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్ రెడ్డి, మండల నాయకులు మల్కా పూరం లక్ష్మయ్య,ఏదునూరి గట్టేశం, మాలోతు హుస్సేన్,గొరిగే రవి,లోనే శ్రవణ్ కుమార్,కుర్ర రాజు,కడారి రవి,మత్స్య సహకార సంఘాల సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల తరుపున పోరాడుతాం

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ వైఖరితో రైతులను ముంచుతున్నాయి - మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

**- ఏనుమాముల మార్కెట్లో పర్యటించి రైతులతో మాట్లాడిన హరీష్ రావు**



**వరంగల్ సిటీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలు, సీసీఐ అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సీసీఐ ఎల్1, ఎల్2, ఎల్3 విధానాల కారణంగా గత రెండు రోజులుగా సీసీఐ ప్రైవేట్ పత్తి కొనుగోళ్లు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మంగళవారం సందర్శించారు. పత్తి కొనుగోలు సమస్యలపై ప్రత్యక్షంగా మక్కలు, పత్తి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో 16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రైతు సమస్యల గురించి ఒక్క మాట మాట్లాడరు అని విమర్శించారు. తెలంగాణలో పత్తి రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. “ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కష్టంను అర్థం చేసుకుని, ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేసి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించింది. రైతు శ్రమను గౌరవించే విధంగా నిర్ణయాలు తీసుకుంది. కానీ నేడు వచ్చిన ప్రభుత్వాలు ఒక రైతు నుండి 7 క్వింటాళ్లు పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామంటూ, నిబంధనలు తేవడం ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతుల్ని మరింత నష్టంలో కి నెట్టుతున్నాయి.” అన్నారు. “ఒకవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విదేశాల నుండి పత్తి దిగుమతు లపై పన్నులు తగ్గిస్తూ, దేశీయ రైతులపై కఠిన నిబంధనలు పెడుతోంది. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం తప్ప రైతు కోసం ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీల కంటే పొలాల్లో ఉండే దిష్టిబొమ్మలు నయం. దిష్టిబొమ్మలు పంటను కాపాడుతాయి. ఈ కాంగ్రెస్ ఎంపీలు నోరు తెరిస్తే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే సరిపోతుంది. పత్తి రైతుల గురించి కాంగ్రెస్ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించరు. బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని అడగరు. ఇద్దరి పాత్ర ఒకటే.. ‘మియా బడే మియా… చిన్న మియా సుబాన్ అల్లా!’ ఈ రెండు ప్రభుత్వాలు కలిసి తెలంగాణ పత్తి రైతులను నట్టేట ముంచుతున్నాయి. “పత్తి రైతు కన్నీళ్లు చూసి స్పందించలేని ప్రభుత్వాలు ప్రజల్లో తిరిగి తిరుగుతూ తీర్పు వినవలసి ఉంటుంది. రైతు బతుకుకోసం మేము ఎన్ని సార్లు అయినా ఉద్యమిస్తాం,పోరాడుతాం. తెలంగాణ రైతు పట్ల మా అంకితభావం కొనసాగుతూనే ఉంటుంది.” అని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వివిధ నియోజకవర్గంల బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జులు, ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు, యువజన నాయకులు, పాల్గొన్నారు.